

www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY



సంపుటి: 01 | సంచిక: 242 | హైదరాబాద్ | గురువారం | 25-12-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వను..

# ఇదే నా శపథం


## కేసీఆర్‌ను చింతమడకలో చీరి చింతకు కడతాం

నేను తలుచుకుంటే
ఎప్పుడో జైలుకు పంపేవాడిని
కల్వకుంట్ల కుటుంబానికి
అధికారం ఇక కలే
తోలు తీయాలంటే
మటన్ మార్కెట్ కు వెళ్లొచ్చు
ఫామ్ హౌస్ లో
పండుకొని లేచి
వచ్చి నోటికొచ్చినట్టు
వాగుతున్నాడు
దమ్ముంటే అసెంబ్లీకి
వస్తే చర్చిద్దాం
ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి అధికారం దక్కకుండా చేస్తానని శపథం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో ..మిగతా 2లో





## ఢిల్లీలో రెండ్రోజులుంటే

# నరకమే

నాకు అలర్జీ వచ్చింది
కాలుష్యంపై నితిన్ గడ్కరీ ఆవేదన
ఎలక్ట్రిక్ వాహనాలు
పెరగాలంటూ సూచన

02

## ఠాక్రే సోదరులు కలయిక

### 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన బ్రదర్స్

బీఎంసీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కూటమి
మహారాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక పరిణామం
శివసేనకు పూర్వ వైభవం వస్తుందా?





## నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువు


సమ్మక్క-సారలమ్మ జాతరకు
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు
గిరిజన సంప్రదాయాలతో
ప్రతిష్ఠా కార్యక్రమం
రూ.251 కోట్లతో
మాస్టర్ ప్లాన్ రూపకల్పన

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

ములుగు జిల్లా, తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామం - ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతరగా పేరుగాంచిన సమ్మక్కసారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో, డిసెంబర్ 24, 2025 బుధవారం ఉదయం నూతనంగా ..మిగతా 2లో

## పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది


అటువంటి దేశంపై జాలి
చూపించాల్సిన అవసరం లేదు
ముంబై 26/11 దేశ ప్రజల్లో
కోపం కట్టలు తెంచుకున్నది
కానీ అప్పటి ప్రభుత్వం శాంతి
మార్గాన్ని ఎంచుకున్నది
ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో
విద్యార్థి పవర్ ఫుల్ స్పీచ్



03

## అంతా సగం..సగం...

# ఆగమాగం



కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం
ఓడిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్య పడొద్దు
రెండు సంవత్సరాలు ఓపిక పట్టండి
మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే
గెలిచిన సర్పంచ్‌లు అభివృద్ధిపై దృష్టి పెట్టండి
మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

గెలిచిన సర్పంచ్ లు ధైర్యంగా పనిచేసుకోవాలని మీ వెనుక మేము ఉన్నామని ..ఓడిన సర్పంచ్ లకు భవిషత్తు ఉంటుందని ..బి ఆర్ ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ లకు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు భరోసా ఇచ్చారు. బుదవారం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లను,ఉప సర్పంచ్ లను ,వార్డు సభ్యుల ను మాజీ మంత్రి హరీష్ రావు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల్లో గిమ్మికిలు చేసిన బి ఆర్ ఎస్ నేతలు, ..మిగతా 3లో

## ఇస్రో బాహుబలి రాకెట్ విజయవంతం

అమెరికా బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహం కక్ష్యలోకి..
మరోసారి చరిత్ర సృష్టించిన ఇస్రో
భారత్ ప్రయోగించిన బరువైన ఉపగ్రహం ఇదే
ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరోసారి చరిత్ర సృష్టించింది. డిసెంబర్ 24, 2025 బుధవారం ఉదయం 8:55 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి 'బాహుబలి'గా ..మిగతా 2లో



## ఫిబ్రవరి 10 తర్వాత జీహెచ్ఎంసీ

# మూడు ముక్కలు




విభజించిన ఆరు నెలల్లో ఎన్నికలు
ప్రతి వంద వార్డులతో ఓ గ్రేటర్ కార్పొరేషన్
జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు
ముగియగానే సర్కారు కీలక నిర్ణయం

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలోనే అతి పెద్ద స్థానిక సంస్థగా పేరుగాంచిన జీహెచ్ఎంసీ పాలక మండలి అధికార గడువు ముగిసిన తర్వాత మూడు ముక్కలు కానున్నట్లు విశ్వసనీయ సమాచారం. కొద్ది రోజుల క్రితం వరకు 650 కిలోమీటర్ల ..మిగతా 2లో

## నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నా

మిగిలిన ఎమ్మెల్యేల సంగతి నాకు తెలియదు
నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీయే గెలుస్తుంది
జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
కాంగ్రెస్, ఎంఐఎం 300 సీట్లు గెలుచుకుంటాయి
కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ డిసెంబర్ 24, 2025న తన పార్టీ అనుబంధంపై స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, కాంగ్రెస్ ఎమ్మెల్యేనే అని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు. మిగతా ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ..మిగతా 2లో




## హాదీ హత్యతో రగులుతున్న బంగ్లాదేశ్

మహమ్మద్ యూనస్ ప్రభుత్వంపై విమర్శలు
యూనస్ సన్నిహితులకు హాదీ హత్యతో
సంబంధం ఉందంటూ హెచ్చరికలు
యూనస్ కూడా దేశం
విడిచిపెట్టాల్సి వస్తుందని వార్నింగ్

03





# ఢిల్లీలో రెండ్రోజులుంటే నరకమే

- నాకు అలర్జీ వచ్చింది
- కాలుష్యంపై నితిన్ గడ్కరీ ఆవేదన
- ఎలక్ట్రిక్ వాహనాలు పెరగాలంటూ సూచన

**ఢిల్లీ, (సిద్దిపేట పవర్):**

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ డిసెంబర్ 23న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ జర్నలిస్ట్, మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన... తాను ఢిల్లీలో రెండు లేదా మూడు రోజులు మాత్రమే ఉంటానని, అంతలోనే అలర్జీ లేదా గొంతు ఇన్ఫెక్షన్ వచ్చేస్తోందని వెల్లడించారు.

''నేను రవాణా మంత్రిని. మా శాఖ వల్లే దాదాపు 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల (పెట్రోల్, డీజిల్) వాడకమే ఇందుకు ప్రధాన కారణం. దేశం ఏటా రూ.22 లక్షల కోట్లు శిలాజ ఇంధనాల దిగుమతులకు ఖర్చు పెడుతోంది. ఇది కాలుష్యాన్ని పెంచడమే కాకుండా ఆర్థిక భారం కూడా. శిలాజ ఇంధనాలు పరిమితం... కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా?'' అని గడ్కరీ ప్రశ్నించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలు, బయోఫ్యూయల్స్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ''ఇప్పటికే నేను 100 శాతం ఇథనాల్‌పై నడిచే కారును వాడుతున్నాను. ఇది కాలుష్యాన్ని శూన్యానికి తగ్గిస్తుంది'' అని పేర్కొన్నారు.

**ఢిల్లీ గాలి నాణ్యత తీవ్రస్థాయిలో**

మంగళవారం (డిసెంబర్ 23) ఢిల్లీ గాలి నాణ్యత సూచిక (AQI) 412కు చేరి 'సివియర్' స్థాయిని తాకింది. బుధవారం (డిసెంబర్ 24) ఉదయం కాస్త మెరుగై 336కు (వెరీ పూర్) దిగజారింది. దట్టమైన పొగమంచు రాజధానిని కమ్మేసింది - విమాన, రైలు ఆలస్యాలు సాధారణమయ్యాయి.

గతంలోనూ గడ్కరీ ఢిల్లీ కాలుష్యంపై ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ''ఢిల్లీకి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనిపిస్తుంది. ముందే రిటర్న్ టికెట్ బుక్ చేసుకుంటాను'' అని అన్నారు.

**ఫ్లెక్స్ ఫ్యూయల్ ప్రోత్సాహం**

కేంద్రం 2025 నాటికి పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి వినియోగించాలని లక్ష్యం పెట్టుకుంది. గతంలో టయోటా తయారు చేసిన తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ స్ట్రాంగ్ హైబ్రిడ్ కారును (ఇన్నోవా హైక్రాస్ ఆధారిత) గడ్కరీ ఆవిష్కరించారు. ఇది 100 శాతం ఇథనాల్‌పై నడిచి కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన అప్పట్లో పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్య సమస్యకు పరిష్కారంగా ప్రత్యామ్నాయ ఇంధనాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న గడ్కరీ వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

## ఫిబ్రవరి 10 తర్వాత జీహెచ్ఎంసీ
# మూడు ముక్కలు

**మొదటిపేజీ తరువాయి**

విస్తీర్ణంతో ఉన్న జీహెచ్ఎంసీలోకి ఇటీవలే 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయటంతో పరిధి కాస్త 2 వేల 50 కిలో మీటర్లు పెరిగింది. దేశంలోనే అతి పెద్ద నగరంగా జీహెచ్ఎంసీ మారింది. కానీ విస్తీర్ణం పెద్దగా ఉన్న ఢిల్లీ, ముంబై నగరాల మాదిరిగానే జీహెచ్ఎంసీని కూడా మూడు ముక్కలు చేయాలని సర్కారు భావిస్తున్నట్లు, ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక కసరత్తు కూడా మొదలైనట్లు తెలిసింది. మూడు ముక్కలను కూడా గ్రేటర్ సిటీలుగా విభజించాలని భావిస్తున్నట్లు తెలిసింది. గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ సైబరాబాద్, గ్రేటర్ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం డీలిమిటేషన్ చేసి సిద్ధంగా ఉన్న 300 వార్డుల్లో ప్రతి వంద వార్డులకు ఓ గ్రేటర్ కార్పొరేషన్ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కనీసం పది లక్షల జనాభా దాటిన నగరాలను గ్రేటర్ నగరాలుగా ప్రకటించాలన్న కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ కూడా ఉండటంతో జీహెచ్ఎంసీ పరిధిని మూడు ముక్కలు చేసేందుకు కసరత్తు మొదలైందనే వాదనకు బలాన్ని చేకూర్చుతుంది.

**విభజనకు అనుకూల పరిస్థితులు**

నగరాన్ని గ్రేటర్ గా గుర్తించేందుకు పది లక్షల జనాభాతో పాటు బలమైన ఆర్థిక అభివృద్ధి , ఉన్నతమైన మౌలిక సదుపాయాలు (విమానాశ్రయాలు, మెట్రో రైలు, రోడ్లు, ఆరోగ్య సంరక్షణ, విద్య), అధిక ఆదాయ వనరులు, వాణిజ్య ప్రాముఖ్యత, వ్యాపారస్నేహపూర్వక వాతావరణంతో వంటివి కల్గి ఉండాలి. ఇందుకు సర్కారు భావిస్తున్న గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, గ్రేటర్ సికిందరాబాద్ నగరాలు ఇప్పటికే గైడ్ లైన్స్ ప్రకారం పలు రకాల అర్హతలు కల్గి ఉండటంతో జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లు చేసేందుకు అనుకూలమైన పరిస్థితులున్నందున మూడు ముక్కలు చేయాలన్న ప్రతిపాదనపైనే సర్కారు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. కానీ జీహెచ్ఎంసీలో ప్రస్తుతం పాలక మండలి పవర్ లో ఉన్నందున, నిబంధనల ప్రకారం ప్రస్తుతం మూడు ముక్కలు చేయటం కుదరదని, అందుకు నిబంధనల అనుకూలించవని, ఒక వేళ ముక్కలు చేయాలని భావిస్తే ప్రజలచే ఎన్నకోబడిన పాలక మండలి హక్కులకు ఉల్లంఘన కల్గించినట్టు అవుతుందని పలువురు అధికారవర్గాల అభిప్రాయం. అందుకే రానున్న ఫిబ్రవరి 10 వ తేదీతో పాలక మండలి అధికార గడువు ముగుస్తుండటంతో, ఆ తర్వాత మూడు ముక్కలు చేయాలని సర్కారు భావిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. పాలక మండలి గడువు ముగిసిన నెలరోజులకే మూడు ముక్కలుగా మూడు కార్పొరేషన్లు చేసి, ఆర్నెళ్లలోపు మూడు కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాలని, ఈ దిశగా స్టడీ చేయాలని సర్కారు అధికారులను మౌఖికంగా ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, ఇప్పటికే సికిందరాబాద్ జీహెచ్ఎంసీ జోన్‌ను గ్రేటర్ లష్కర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని ఇప్పటికే కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కు వినతి పత్రాలు అందటం మూడు ముక్కలుగా విభజన కానుందన్న వాదనకు మరింత బలాన్ని చేకూర్చుతుంది.




## కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వను..
# ఇదే నా శపథం

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సభలో సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కేసీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ కౌంటర్**

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కానీ కేసీఆర్ మాటలు సోయిలేనివి, విమర్శలు స్థాయిలేనివి" అని అన్నారు. గతంలో కేసీఆర్ తనను, తన కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారని, అయితే పగ సాధించడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలేశానని చెప్పారు. "నేను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడే కేసీఆర్ కుటుంబం కూలబడింది. ఇంతకంటే పెద్ద శిక్ష ఏముంటుంది?" అని ప్రశ్నించారు.

ఆయన మరింత వివరిస్తూ, కేసీఆర్ తన ఫాంహౌస్‌ను బందీఖానాగా మార్చుకుని, చుట్టూ పోలీసులతో ఉంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. "చర్లపల్లి జైలుకు లేదా చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా" అని సెటైర్ వేశారు. తన రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ, "నల్లమల అడవుల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీగా పదవులు చేపట్టి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాను. నన్ను గెలకవద్దు, మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు" అని అన్నారు.


**2029 ఎన్నికలపై సవాల్**

సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మరియు కేసీఆర్ గతమే అని ప్రకటించారు. "2029 అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీ 119 సీట్లు గెలిస్తే, 2/3 మెజార్టీతో 80కి పైగా సీట్లు సాధిస్తాం. ఒకవేళ 153 సీట్లు గెలిస్తే, 100కి పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం" అని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు), హరీశ్ రావు (టి. హరీశ్ రావు)లను ఉద్దేశించి, "రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను. ఇదే నా శపథం" అని కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై శపథం చేశారు.

ఆయన మరింత ఘాటుగా మాట్లాడుతూ, "నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కలే. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే" అని అన్నారు. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని చెప్పారు.

**అసెంబ్లీలో చర్చకు ఆహ్వానం**

కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మరో సవాల్ విసిరారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా ఇంకా నాదే పైచేయి అంటారా?" అని ప్రశ్నించారు.



"2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి, ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారు" అని ఆహ్వానించారు. ఈ సభ తర్వాత, స్థానిక సర్పంచ్‌లు సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి, ముఖ్యంగా రాబోయే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటుందని భావిస్తున్నారు.

## ఇస్రో 'బాహుబలి' రాకెట్ విజయవంతం

**మొదటిపేజీ తరువాయి**



పేరుగాంచిన ఎల్‌వీఎమ్3ఎం6 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్2 (6,100 కేజీల బరువు)ను ఇస్రో నిర్దేశించిన లో ఎర్త్ ఆర్బిట్ (520 కి.మీ.)లో ఖచ్చితంగా ప్రవేశపెట్టింది.

ఇది భారత్ ప్రయోగించిన అతి బరువైన ఉపగ్రహం (హెవియెస్ట్ పేలోడ్). గతంలో నవంబర్ 2, 2025న ప్రయోగించిన సీఎంఎస్ 03 (4,400 కేజీలు) రికార్డును బద్దలు కొట్టింది. ఈ మిషన్ ఇస్రో యొక్క ఆరవ ఎల్‌వీఎమ్3 ఆపరేషనల్ ఫ్లైట్, మూడో డెడికేటెడ్ కమర్షియల్ మిషన్. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ద్వారా జరిగిన ఈ వాణిజ్య ఒప్పందం భారత్‌ను ప్రపంచ వాణిజ్య ప్రయోగ మార్కెట్‌లో మరింత బలోపేతం చేస్తుంది.

బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహం 223 చదరపు మీటర్ల ఫేజ్డ్ అర్రే యాంటెన్నాతో భూమి మీదున్న సాధారణ స్మార్ట్‌ఫోన్‌లకు నేరుగా 4జీ, 5జీ సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా రిమోట్ ప్రాంతాలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని తీసుకొస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ ద్వారా ఇస్రో బృందాన్ని అభినందించారు. ''భారత యువత శక్తితో మన అంతరిక్ష కార్యక్రమం మరింత అభివృద్ధి చెందుతోంది. ఎల్‌వీఎమ్3 నమ్మకమైన హెవీలిఫ్ట్ పనితీరును చూపిస్తోంది. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్లకు బలమైన పునాదులు వేస్తున్నాం. వాణిజ్య ప్రయోగ సేవలను విస్తరిస్తూ, ప్రపంచ భాగస్వామ్యాలను లోతుగా చేస్తున్నాం. ఇది స్వావలంబనతోపాటు భవిష్యత్ తరాల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది'' అని పేర్కొన్నారు.

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్పందన**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో ఇస్రో బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత నేల నుంచి ఇప్పటివరకు అతి బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినందుకు అభినందించారు. ఈ విజయం భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యాన్ని, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 'బాహుబలి' రాకెట్ విజయాన్ని ప్రశంసించారు. ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ మాట్లాడుతూ, ఈ మిషన్ గగన్‌యాన్ వంటి మానవ అంతరిక్ష యాత్రలకు ధీమానిస్తుందని, ఎల్‌వీఎమ్3 100 శాతం విజయ రికార్డును కొనసాగిస్తోందని తెలిపారు. ఈ విజయంతో భారత్ 34 దేశాలకు 434 ఉపగ్రహాలు ప్రయోగించిన ఘనత సాధించింది.

## నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువు

**మొదటిపేజీ తరువాయి**

నిర్మించిన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు ఈ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉదయం 6 గంటలకు గోవిందరాజును, తర్వాత 9:45 గంటలకు పగిడిద్దరాజును పూజారులు గద్దెలపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది. సమ్మక్కసారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల సమయంలో భక్తులను గద్దెల ప్రాంగణంలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**నూతన గద్దెల నిర్మాణం – శాశ్వత అభివృద్ధి భాగం**

రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరకు శాశ్వత స్వరూపం కల్పించేందుకు రూ.251 కోట్లతో మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఈ ప్లాన్‌లో భాగంగా సమ్మక్కసారలమ్మ గద్దెలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను కూడా నూతనంగా నిర్మించారు. గతంలో వేర్వేరు చోట్ల ఉన్న ఈ గద్దెలను ఇప్పుడు సమ్మక్కసారలమ్మ గద్దెల వరుసలోకి మార్చారు - ఇది భక్తులకు దర్శనం సులభతరం చేసేందుకు ఉద్దేశించిన మార్పు.

నూతన గద్దెలు రాతి కట్టడాలతో, ఆదివాసీ సంస్కృతిసంప్రదాయాలను ప్రతిబింబించే శిల్పాలతో నిర్మించారు. గద్దెల చుట్టూ బంబూ శైలి అలంకరణ స్తంభాలు, కొత్త రాతి ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ వంటివి ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం కూడా నిర్మిస్తున్నారు.

**మహా జాతర నేపథ్యం**

ప్రతి రెండేళ్లకోసారి జరిగే సమ్మక్కసారలమ్మ మహా జాతర 2026లో జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఈసారి 2 కోట్లకు పైగా భక్తులు రావచ్చని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం రోడ్ల విస్తరణ, శాశ్వత భవనాలు, వసతి కేంద్రాలు వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోంది. ఈ నూతన గద్దెల ప్రతిష్ఠ జాతర సన్నాహాల్లో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. మేడారం జాతర ఆదివాసీల ధైర్య సాహసాలకు, సంస్కృతికి చిహ్నం. సమ్మక్కసారలమ్మల త్యాగాన్ని స్మరించుకునే ఈ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది భక్తులు హాజరవుతారు. నూతన గద్దెలతో మేడారం మరింత వైభవంగా కనిపించనుంది.



# నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నా

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు.

"నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను ఇంటింటికీ వివరిస్తా" అని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీని ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించడం వల్ల హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**దానం రాజకీయ ప్రయాణం**

దానం నాగేందర్ గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్)లో చేరి, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచారు. 2024లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరి, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు (ఓడిపోయారు). ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్ ఒకరు. అసెంబ్లీ స్పీకర్ నుంచి నోటీసులు అందినా, ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నట్టు స్పష్టం చేశారు.

**జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యం**

జీహెచ్ఎంసీ పరిధి ఇటీవల విస్తరణకు గురైంది - ఔటర్ రింగ్ రోడ్ వరకు చేర్చారు. దీంతో డివిజన్ల సంఖ్య పెరిగి, మొత్తం 300కు చేరనుంది. 2020 ఎన్నికల్లో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) 56, బీజేపీ 48, ఎంఐఎం 44, కాంగ్రెస్ 2 సీట్లు గెలుచుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్‌ఎంఐఎం కూటమి బలపడుతుందని, మెజారిటీ సీట్లు సాధిస్తామని దానం ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలో ఉండటం, పలు ఫిరాయింపులతో పార్టీ బలోపేతమవుతుందనే నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ముఖ్యమైనవి. దానం నాగేందర్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో,



ముఖ్యంగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో కీలకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్‌లో బలాన్ని పెంచుకునే ప్రయత్నంలో ఈ వ్యాఖ్యలు మరింత ఉత్సాహాన్ని నింపాయి.



# హాదీ హత్యతో రగులుతున్న బంగ్లాదేశ్

- **మహమ్మద్ యూనస్ ప్రభుత్వంపై విమర్శలు**
- **యూనస్ సన్నిహితులకు హాదీ హత్యతో సంబంధం**
- **ఉందంటూ హెచ్చరికలు**
- **యూనస్ కూడా దేశం విడిచిపెట్టాల్సి వస్తుందని వార్నింగ్**

**ఢిల్లీ, (సిద్దిపేట పవర్):**

బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత నానాటికీ పెచ్చరిల్లుతోంది. గతేడాది విద్యార్థి ఉద్యమంతో షేక్ హసీనా ప్రభుత్వం కూలి, తాత్కాలికంగా అధికారంలోకి వచ్చిన మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటోంది. ఇంకిలాబ్ మోంచో నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యలో ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు యూనస్ సర్కారును చిక్కుల్లో పడేస్తున్నాయి. అదే సమయంలో మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం కూడా యూనస్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది.

**హాదీ హత్యపై సంచలన ఆరోపణలు**

ఇంకిలాబ్ మోంచో స్పోక్స్‌పర్సన్, యువ నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ (32) డిసెంబర్ 12న ఢాకాలో మసీదు నుంచి బయటకు వస్తుండగా ముసుగు ధరించిన దుండగులు కాల్పులు జరిపారు. తలకు తూటా దెబ్బతిన్న హాదీని సింగపూర్‌కు తరలించి చికిత్స అందించినా డిసెంబర్ 18న మరణించాడు. ఈ హత్య దేశవ్యాప్త హింసకు దారితీసింది - పలు వార్తాపత్రికల కార్యాలయాలపై దాడులు, భారత దౌత్య కార్యాలయాలపై రాళ్ల దాడులు జరిగాయి.

హాదీ సోదరుడు షరీఫ్ ఒమర్ హాదీ డిసెంబర్ 23న షాబాగ్‌లో నిరసన సభలో సంచలన ఆరోపణలు చేశాడు. ''మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఉస్మాన్ హాదీని చంపేశారు. ఈ ఘటనను ఉపయోగించుకొని వచ్చే ఫిబ్రవరి 12న జరగాల్సిన ఎన్నికలను రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై త్వరగా దర్యాప్తు చేపట్టి హంతకులను పట్టుకోవాలి. న్యాయం జరగకపోతే మీరు కూడా ఒకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సి వస్తుంది'' అని హెచ్చరించాడు. గతేడాది షేక్ హసీనాను గద్దె దించిన ఉద్యమంలో హాదీ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

యూనస్ ప్రభుత్వం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. హత్యను ఎన్నికలను అడ్డుకోవడానికి చేసిన కుట్రగా అభివర్ణించిన యూనస్, దర్యాప్తు చేపట్టి నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చాడు. హాదీ మరణానికి జాతీయ సంతాప దినం ప్రకటించారు.

**అవామీ లీగ్ నిషేధంపై అమెరికా ఆందోళన**

మరోవైపు, మే నెలలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించిన యూనస్ ప్రభుత్వ నిర్ణయంపై అమెరికా కాంగ్రెస్ సభ్యులు డిసెంబర్ 23న ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి ఎన్నికల ముందు ఒక ప్రధాన పార్టీని నిషేధించడం పారదర్శకతను దెబ్బతీస్తుందని, అన్ని పార్టీలతో కలిసి స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. నిషేధాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

**మీడియాపై బెదిరింపులు**

హాదీ మరణం తర్వాత ప్రోథమ్ అలో, డైలీ స్టార్ వార్తాపత్రికల కార్యాలయాలపై దాడులు జరిగిన నేపథ్యంలో తాజాగా గ్లోబల్ టీవీ బంగ్లాదేశ్‌కు బెదిరింపులు వచ్చాయి. డిసెంబర్ 21న ఆంటీడిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్‌కు చెందినట్టు చెప్పుకున్న యువకులు ఛానెల్ ఆఫీసుకు వచ్చి హెడ్ ఆఫ్ న్యూస్ నజ్నిన్ మున్నీని తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్యాలయాన్ని నిప్పు పెట్టేస్తామని బెదిరించారు. అవామీ లీగ్‌తో లింకులున్నాయన్న ఆరోపణలు చేశారు.

బంగ్లాదేశ్‌లో రాజకీయ హింస, మీడియా స్వేచ్ఛపై ఆంక్షలు, మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో యూనస్ ప్రభుత్వం ఎన్నికలను సజావుగా నిర్వహించగలదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో శాంతి, స్థిరత్వం కోసం అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచుతోంది.

# అంతా సగం..సగం...ఆగమాగం

**మొదటిపేజీ తరువాయి**

కార్యకర్తలు గట్టిగా కృషి చేసి సర్పంచుల ను గెలిపించుకున్నారని వారందరిని హరీష్‌రావు అభినందించారు.కేసీఆర్ హాయంలో రైతులకు 24 గంటల కరంటు ఇస్తే రేవంత్ రెడ్డి 12 గంటలు కూడా ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. దేవుళ్ళ,గుడులు,చర్చి మీద ఒట్టు పెట్టుకొని రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యకుండా దేవుళ్ళనే మోసం చేశారని ,ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి కి ఒక లెక్క కాదని ఆరోపించారు.అందాలపోటీలు, ఫూట్ బాల్ ఆటల మీద ఉన్నప్రేమ రైతులకు ఎరువుల సరఫరాపై లేకపోవడం బాధాకరమని హరీష్‌రావు విమర్శించారు.రైతుల ను యాప్,లు మ్యాప్ ల పేరుపై ఇబ్బంది పెడుతున్నారన్నారు.కొత్త పథకాలు దేవుడెరుగు,కే సీ ఆర్ తెచ్చిన బంద్ చేశారు.కళ్యాణ లక్ష్మి,లో తులం బంగారం అన్నారు.బంగారం ధర లక్ష దాటింది,కానీ తులం బంగారం మాత్రం రాలేదన్నారు.కే సీ ఆర్ ఆడపిల్ల లగ్గానికి చెక్కు ఇస్తే రేవంత్ పాలనలో పిల్లా పుట్టకాచెక్కు ఇచ్చే పరిస్తితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి రేసింగ్ సిఎం కాదు,డిల్లీకి హైదరాబాద్ కు చెక్కర్లు కొట్టే ఫ్లైయింగ్ సీఎం అన్నారు. రెండేళ్లలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే... సీఎం అయ్యేది కే సీ ఆర్ రే నని హరీష్‌రావు అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు,నాయకులు అందరూ, కలిసి కట్టుగా సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించుకున్నారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**కారు గుర్తుకు జంకుతున్న సీఎం రేవంత్ రెడ్డి**

పార్టీ గుర్తుతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి జంకుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందిన వారికి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తుకు సీఎం రేవంత్ రెడ్డి జంకుతున్నారని అందుకే పార్టీ గుర్తులతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు కాలయాపన చేస్తున్నారన్నారు. పార్టీ గుర్తులు లేకుండానే జహీరాబాద్ నియోజకవర్గంలో 52 మంది సర్పంచులు గెలుపొందడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుతో పోటీ చేస్తే అన్ని స్థానాలు గెలుపొందుతామన్నారు. గెలుపొందిన సర్పంచులు ఎలాంటి భయాందోళనలకు గురి కారాదన్నారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆ సమయంలో గ్రామాలన్నింటినీ అభివృద్ధి చేసుకుందామన్నారు.గెలుపొందిన సర్పంచులతోపాటు గ్రామ ప్రజలందరికీ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. జహీరాబాద్, కోహీర్ మున్సిపల్ ఎన్నికల సమయంలో తాను ఇక్కడే ఉండి రెండు మునిసిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. కెసిఆర్ జహీరాబాద్ మునిసిపాలిటీకి మంజూరు చేసిన



50 కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని త్వరలోనే జహీరాబాద్ నుండి నారాయణఖేడ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని సీఎంపై ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతోజీవించాలి**

రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆకాంక్షించారు.కొకపేట్ లోని హరీశ్ రావు నివాసంలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు గ మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, అది ప్రేమ, శాంతి, సౌహార్దం మరియు గొప్ప మానవత్వాన్ని చాటుతుందని ఆయన అన్నారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదిన సందేశం ప్రకారం అన్ని మతాలు, సంస్కృతులు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవించాలన్నదే ఈ పండుగ ఇచ్చే గొప్ప సందేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజీవ్ సాగర్ బృందం, గుమ్మడి సతీష్ తోపాటు క్రైస్తవ మత పెద్దలు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది

- **అటువంటి దేశంపై జాలి చూపించాల్సిన అవసరం లేదు**
- **ముంబై 26/11 దేశ ప్రజల్లో కోపం కట్టలు తెంచుకున్నది**
- **కానీ అప్పటి ప్రభుత్వం శాంతి మార్గాన్ని ఎంచుకున్నది**
- **ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో విద్యార్థి పవర్ ఫుల్ స్పీచ్**

**ముంబై, (సిద్దిపేట పవర్):**

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని ప్రతిష్టాత్మక యూనియన్ డిబేట్‌లో ముంబైకి చెందిన భారత విద్యార్థి విరాన్ష్ భానుశాలి పాకిస్తాన్‌ను తీవ్రంగా విమర్శించిన ప్రసంగం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ధైర్యంగా ఎండగట్టిన ఈ ప్రసంగం లక్షలాది మంది నెటిజన్ల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

డిబేట్ విషయం ''భారత్ పాకిస్తాన్ పట్ల అనుసరిస్తున్న విధానం భద్రతా విధానానికి జనరంజకత్వం ముసుగు మాత్రమేనా?'' అన్నది. ఈ మోషన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన విరాన్ష్... పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని, అటువంటి దేశంపై జాలి చూపించాల్సిన అవసరం లేదని గట్టిగా వాదించాడు.

''ముంబై 26/11 దాడుల సమయంలో నా అత్త రైల్వే స్టేషన్‌లో ఉండి ప్రాణాలతో బయటపడింది. నా స్నేహితుడి తండ్రి తాజ్ హోటల్‌లో ఎన్ఎస్‌జీ ఆపరేషన్‌లో పాల్గొన్నాడు'' అని వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నాడు. ఆ దాడి తర్వాత భారత ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నా... అప్పటి ప్రభుత్వం హింసను ఎంచుకోకుండా శాంతియుత చర్చలకు ప్రాధాన్యమిచ్చిందని పేర్కొన్నాడు.

అయినా పాకిస్తాన్ మళ్లీ పఠాన్‌కోట్, ఉరి, పుల్వామా, పహల్గాం దాడులకు పాల్పడిందని ఆరోపించాడు. ''ఉగ్రవాదులను పోషిస్తున్న దేశానికి నైతికత గురించి బోధించే అర్హత లేదు. సిగ్గు లేని దేశాన్ని సిగ్గుపడేలా చేయలేం'' అని గట్టిగా విమర్శించాడు.

లా చదువుతున్న విరాన్ష్ ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నాడు. నవంబర్‌లో జరిగిన ఈ డిబేట్ వీడియో ఇటీవల అధికారిక ఛానెల్‌లో రిలీజ్ కావడంతో వైరల్ అయింది. భారతీయులు ఈ ప్రసంగాన్ని గర్వకారణంగా భావిస్తూ విరాన్ష్‌ను అభినందిస్తున్నారు.



# ఠాక్రే సోదరులు కలయిక

- **20 ఏళ్ల తర్వాత ఒక్కటైన బ్రదర్స్**
- **బీఎంసీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ),**
- **ఎంఎన్ఎస్ కూటమి**
- **మహారాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక పరిణామం**
- **శివసేనకు పూర్వ వైభవం వస్తుందా?**

**ముంబై, (సిద్దిపేట పవర్):**

మహారాష్ట్ర రాజకీయాల్లో చరిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 20 ఏళ్లుగా విడిపోయి ఉన్న ఠాక్రే సోదరులు - శివసేన (యూబీటీ) అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే - డిసెంబర్ 24, 2025 బుధవారం ఒకే వేదికపై కలిసి బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తామని ప్రకటించారు. ఈ కూటమి ముంబైకి మరాఠీ మేయర్‌ను తీసుకొచ్చేలా చేస్తుందని రాజ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు.

ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, ''మేం కలిసి వచ్చాం... శాశ్వతంగా కలిసి ఉంటాం. ముంబైని లాక్కెళ్లాలనుకునేవారిని అంతం చేస్తాం. ఏం జరిగినా ముంబై మాతోనే ఉంటుంది'' అని అన్నారు. రాజ్ ఠాక్రే మాట్లాడుతూ, ''మహారాష్ట్రం ఎదురుచూస్తున్న రోజు ఇది. శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కూటమి భాగస్వాములు. ముంబై మేయర్ మరాఠీయే అవుతాడు, మనవాడే అవుతాడు'' అని ప్రకటించారు.

**నేపథ్యం: 2005 విభేదం నుంచి 2025 కలయిక***

2005లో బాల్ ఠాక్రే నేతృత్వంలోని అవిభాజ్య శివసేన నుంచి రాజ్ ఠాక్రే విడిపోయి 2006లో ఎంఎన్ఎస్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇద్దరూ రాజకీయ ప్రత్యర్థులుగా మారారు. కొన్ని నెలల క్రితం జులైలో హిందీ బోధన వివాదంపై



ఒకే వేదికపై కలిసిన తర్వాత ఇప్పుడు అధికారిక కూటమి ప్రకటన జరిగింది. ఈ రోజు ఉదయం ఇద్దరూ కుటుంబ సభ్యులతో కలిసి శివాజీ పార్క్‌లో బాల్ ఠాక్రే స్మృతి స్థలానికి నివాళులర్పించారు - ఇది కూటమి భావోద్వేగ చిహ్నంగా నిలిచింది.

**సీట్ల పంపకం, ఎన్నికల నేపథ్యం**

బీఎంసీలోని 227 సీట్లలో శివసేన (యూబీటీ)కు 145150, ఎంఎన్ఎస్‌కు 6570 సీట్లు కేటాయించినట్టు సమాచారం. ఎన్సీపీ (ఎస్పీ)కు కొన్ని సీట్లు ఇవ్వవచ్చు. కాంగ్రెస్ మాత్రం రాజ్ ఠాక్రే భాగస్వామ్యం కారణంగా ఈ కూటమితో దూరంగా ఉండనుంది - ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన ప్రకారం, బీఎంసీతో పాటు 28 మున్సిపల్ కార్పొరేషన్లు, 32 జిల్లా పరిషత్‌లు, 336 పంచాయతీ సమితులకు జనవరి 15, 2026న ఒకేసారి పోలింగ్ జరగనుంది. ఫలితాలు జనవరి 16న వెలువడతాయి. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఈ కూటమిని ''చరిత్రాత్మక ప్రారంభం''గా అభివర్ణించారు. ఏక్‌నాథ్ శిండే శివసేనభాజపా కూటమితో అసంతృప్తిగా ఉన్నవారు తమతో చేరవచ్చని ఆహ్వానించారు. మరాఠీ మనుష్యుల ఓట్లు ఏకమవుతాయని, మహాయుతి (భాజపాశిండే సేనఅజిత్ పవార్ ఎన్సీపీ)కు గట్టి పోటీ ఇస్తామని ఈ కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కలయిక మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనుంది. ముంబైలో శివసేన ఆధిపత్యాన్ని తిరిగి సాధించేందుకు ఠాక్రేలు ఈ వ్యూహాన్ని రూపొందించినట్టు కనిపిస్తోంది.

# డిసిసి అధ్యక్ష బాధ్యతలకు వేళాయె!

- **నేడు పార్టీ కార్యాలయంతో పాటు ప్రమాణ స్వీకారం చేయనున్న శివసేనారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 24(సిద్దిపేట పవర్):**



వనపర్తి డిసిసి అధ్యక్ష బాధ్యతలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఉదయం 9 గంటలకు కొత్తకోట రోడ్డులో గల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న జిల్లా పార్టీ కార్యాలయాన్ని మొదట ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు హాజరై రాజీవ్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ కు చేరుకోనున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చేపట్టాల్సిన పార్టీ వ్యూహాలను చర్చించనున్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది:ఎమ్మెల్యే జారె

**దమ్మపేట,డిసెంబర్ 24(సిద్దిపేట పవర్):**

దమ్మపేట అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అనంతరం అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాలు ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువులుగా ఉండాలన్నారు కమ్యూనిటీ భవనాలు గ్రామస్తుల సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక



ప్రాధాన్యతనిస్తుందని ప్రతి గ్రామంలో అవసరమైన ప్రభుత్వ భవనాలు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు ప్రజల సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం

**భీంగల్ డిసెంబర్ 24(సిద్దిపేట పవర్):**

భీంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశాన్ని ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు, పాలక వర్గాలకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. పాలకవర్గంతో సమన్వయంతో పనిచేసి గ్రామభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, పారిశుధ్యం, త్రాగునీరు సరఫరా, ఇంటి పన్నులు, నర్సరీలు, ఉపాధి హామీపనులు తదితర పనులపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జావీద్, ఏపీవో నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# MARCOS కమాండోగా ఆకునూరు యువకుడు

**చేర్యాల, డిసెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూర్ గ్రామానికి చెందిన జక్కు చందు మెరైన్ కమాండో ఫోర్స్ (MARCOS)లో కమాండోగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, ఈ కమాండో దేశంలోనే అత్యంత కఠినమైంది కాగా, 8 నెలల కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువత చందును అభినందిస్తూ కొనియాడారు. గ్రామంలోని యువత చందు ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ ను ఆదర్శప్రాయంగా మలచుకోవాలి అని గ్రామంలోని పెద్దలు అభిప్రాయపడుతున్నారు..ఈ సందర్భంగా చందు కి గ్రామ ప్రజలు, యువకులు శుభాకాంక్షలు తెలిపారు..



# తీగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ హైమావతి

- **ఆసుపత్రి కి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**



జగదేవపూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ లో ట్యాప్ లీకేజీలు చెక్ చేసుకోవాలని రిపేర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా పని చేయించు కోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల ఎల్లపుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ సిబ్బందిని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

# కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**చేర్యాల, డిసెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

సామాజిక సంఘ సేవకులు అందే విజయ్ కుమార్, అమల దంపతులు చేర్యాల పట్టణంలోని రిక్షా కార్మికలకు దుప్పట్లు పంపిణీ చేశారు.. అందే విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నా వంతుగా పేద వారికి అండగా ఉంటూ కొన్ని వస్తువులు అందిస్తూ ఉంటానని తెలిపారు.. ఈ సందర్భంగా రిక్షా కార్మికులు అందే విజయ్ కుమార్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు



# పాలకవర్గాన్ని సన్మానించిన డీలర్లు

- **రేషన్ డీలర్ నుండి సర్పంచి వరకు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




చాలీచాలని కమిషన్ల తో సామాజిక సేవ లో ప్రథమ పౌరుడుగా నిలుస్తున్న రేషన్ డీలర్లు గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషకరమని రేషన్ డీలర్ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి షబానా తబ్సం అజీజ్,జిల్లా ఉపాధ్యక్షులు చెక్కల రమేష్ లు అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఏలూరి సంధ్యా శ్రీనివాస్, ఉప సర్పంచ్ కంచర్ల స్వామిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం అనునిత్యం పరితపించే రేషన్ డీలర్లు సర్పంచులుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సరిపడ జీతం లేకున్నా సమాజసేవే నాకు ఇష్టం అన్నట్లుగా సంధ్యా శ్రీనివాస్ ముందుండడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లు మరిన్ని ఉన్నత పదవులలో ఎన్నిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఉపసర్పంచుగా ఎన్నికైన సంధ్యా శ్రీనివాస్, స్వామి లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ కొండపోచమ్మ టెంపుల్ లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదేవ పూర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శులు గాండ్ల అన్నపూర్ణ నర్సింలు, చెప్యాల రాజు, కార్యవర్గ సభ్యులు లింగాల పరమేశ్వర్, సయ్యద్ మునీర్, దేవసాని బలరాం, గ్రామస్తులు కనకా రెడ్డి, కనకయ్య, కృష్ణ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలో గుర్తిస్తే వినికిడి సమస్యలకు చికిత్స సాధ్యం

- **గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎన్.వాణి**
- **చిన్నారులకు హియరింగ్ పరికరాల అందజేత**

**సికింద్రాబాద్, డిసెంబర్ 24 (సిద్దిపేట పవర్ ) :**

వినికిడి సమస్యలను చిన్నారుల్లో ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ఎన్.వాణి తెలిపారు. గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం సెమినార్హాల్లో బుధవారం మీనాక్షి వెంకట్రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినికిడి లోపం ఉన్న చిన్నారుల తల్లుల కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈఎన్టీ విభాగంలో ఇప్పటివరకు 26 మంది చిన్నారులకు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని, మరో 26 మంది ప్రీ-ఇంప్లాంట్ థెరపీలో ఉన్నారని తెలిపారు. చిన్నారులు, తల్లులకు ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఈఎన్టీ విభాగం ప్రొఫెసర్, హెచ్వోడీ డాక్టర్భూపేందర్సింగ్రాథోడ్మాట్లాడుతూ... కాక్లియర్ఇంప్లాంట్కు ముందు, తర్వాత కూడా థెరపీ అత్యంత కీలకమని అన్నారు. ఫౌండేషన్ద్వారా నెలకు 25 రోజులపాటు ఇచ్చే స్పీచ్థెరపీతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐదుగురు చిన్నారులకు డిజిటల్వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. అనంతరం పలువురు తల్లులు తమ అనుభవాలను పంచుకుంటూ, చికిత్సల అనంతరం పిల్లలు వినడం, వారు మాట్లాడడం తమకు అపార ఆనందం కలిగించిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు, గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం అసిస్టెంట్ప్రొఫెసర్లు, మీనాక్షి వెంకట్రామన్ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ సేతురామన్, డైరెక్టర్ మురళి నటరాజన్, ఆడియోలాజిస్టు పాల్గొన్నారు.




# సర్పంచ్ గా

- **గ్రామంలో ప్రజా అవసరాల నిమిత్తం వాటర్ ప్లాంట్ మరమ్మత్తు**
- **తన సొంత నిధులు 50,000 రూపాయలు వెచ్చించిన సర్పంచ్ కొమురయ్య**

**చేర్యాల, డిసెంబర్ 24 (సిద్దిపేట పవర్)**





మండలంలోని రాంపూర్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ లోని పని ముట్లు చెడిపోవడంతో.. వాటిని బాగు చేయించకుండా అధికారులు మూసివేశారు. దీంతో ప్రజలు మినరల్ వాటర్ తాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో రూ, లక్షల విలువైన యంత్రాలు సైతం దెబ్బ తినే ప్రమాదం ఉందని దానికి మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు సర్పంచ్ శెట్టే కొమురయ్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ కొమురయ్య తమ సొంత డబ్బులు రూ, 50 వేలతో మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామస్థుల దాహాన్ని తీర్చారు. గ్రామ ప్రజల కోసం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేపట్టడం హర్షనీయమని గ్రామస్తులు కొమురయ్యను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని సర్పంచ్ కొమురయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమురయ్య ను ఆకునూరు గ్రామస్థులు శనిగరం లక్ష్మణ్, జంగిటి బిక్షపతి, పోరండ్ల వెంకటేశ్వర్లు తదితరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

# కడవేరుగు లో సినిమా షూటింగ్

- **షూటింగ్ లో పాల్గొన్న ప్రముఖ నటుడు బ్రహ్మాజీ**

**చేర్యాల, డిసెంబర్ 24 (సిద్దిపేట పవర్)**



ప్రముఖ పర్యావరణ వేత్త, సామాజిక కార్యకర్త వనజీవి రామయ్య (దరిపల్లి రామయ్య) జీవిత చరిత్ర ను ఆధారంగా తీస్తున్న సినిమా ఈ రోజు చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో షూటింగ్ జరుగుతున్న సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి గార్లను సన్మానం చేస్తున్న CPM సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అముదాల మల్లారెడ్డి, ఈ సన్మాన కార్యక్రమంలో CPM చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ CPM సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు దాసరి ప్రశాంత్, CPM చేర్యాల పట్టణ నాయకులు తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన బ్రెయిన్ ట్యూమర్కు విజయవంతమైన చికిత్స

- **ఆధునిక రేడియోథెరపీతో రోగి ప్రాణాలు కాపాడిన మలక్పేట్ యశోదా వైద్యులు**

**సిద్దిపేట, డిసెంబర్ 24:**





అరుదైన వెంట్రిక్యులర్ బ్రెయిన్ ట్యూమర్కు క్లిష్టమైన శస్త్రచికిత్సతో పాటు ఆధునిక రేడియోథెరపీ అందించి రోగి ప్రాణాలు కాపాడిన ఘటన మలక్పేట్ యశోదా హాస్పిటల్లో చోటు చేసుకుంది. సిద్దిపేటకు చెందిన నిమ్మ సురేష్ (31)కు గత 20 రోజులుగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, సమతుల్యత కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తడంతో వైద్యులను సంప్రదించారు. పరీక్షల్లో ఎడమ లాటరల్ వెంట్రికల్లో 3.7 × 4.8 × 3 సెం.మీ. పరిమాణంలో అరుదైన న్యూరోసైటోమా ట్యూమర్ ఉన్నట్లు MRI స్కాన్లో గుర్తించారు. వైద్యులు 05 జనవరి 2023న క్రానియోటమీ ద్వారా ట్యూమర్ను శస్త్రచికిత్స చేసి తొలగించారు. బయాప్సీ, హిస్టోపథాలజీ పరీక్షల్లో ఇది గ్రేడ్-2 న్యూరోసైటోమాగా నిర్ధారణ అయ్యింది. కొంత మిగిలిన ట్యూమర్ భాగం ఉండటంతో రాపిడ్ ఆర్క్ టెక్నిక్ ద్వారా 6000 cGy మోతాదులో 30 ఫ్రాక్షన్లుగా ఆధునిక రేడియోథెరపీ అందించారు. ఈ చికిత్స 31 జనవరి నుంచి 10 మార్చి 2023 వరకు కొనసాగింది. చికిత్సను రోగి సాఫీగా భరించగా, ఎటువంటి నర సంబంధిత సమస్యలు లేకుండా స్థిరంగా కోలుకున్నారు. ప్రస్తుతం సురేష్ సాధారణ జీవితం గడుపుతూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కిర్తి రంజన్ మొహంతీ మాట్లాడుతూ, "ఇలాంటి అరుదైన బ్రెయిన్ ట్యూమర్ కేసుల్లో శస్త్రచికిత్స అనంతరం ఖచ్చితమైన రేడియోథెరపీ అత్యంత కీలకం. ఆధునిక సాంకేతికతతో ట్యూమర్ను సమర్థంగా నియంత్రించగలిగాం" అని తెలిపారు. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు, ICU, నిపుణులైన సర్జరీ మరియు ఆంకాలజీ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండటమే ఇలాంటి క్లిష్ట కేసుల్లో విజయానికి కారణమని పేర్కొన్నారు.

# శ్రమ దోపిడీ లేకుండా చూడాలి

- **పేదల పక్షన నిలబడింది ఒక్క ఎర్రజెండా ఒక్కటే**
- **ఏ ఐ టీ యూ సి గజ్వేల్ ఇంచార్జి శివ లింగ**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో ఏ ఐ టీ యూ సి యూనియన్ కార్డు తీసుకోవడం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏ ఐ టి యూ సి గజ్వేల్ ఇంచార్జి శివ లింగం స్వర్గం రాజేశం ఏ ఐ టి యూ సి నాయకులు,ఏ ఐ టీ యూ సి నాయకులు చింత కనకయ్య ముట్రాజ్ పల్లి బోన్ల సాయి సర్పంచ్ కుకునూరి కృష్ణ ఉప సర్పంచ్ పోకల రాంచంద్రం కుకునూరి శ్రీనివాస్ అడ్వకెట్ ఆధ్వర్యంలో ఏ ఐ టీ యూ సి హమాలీ సంఘం అధ్యక్షులు అన్నేమైన కనకయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శాలువాతో సన్మానం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఐ టీ యూ సి యూనియన్ కార్డు ప్రతి కార్మికుడు తీసుకోవాలని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న చట్టాలు ప్రధానీ నరేంద్ర మోడీ కార్మికుల చట్టలపై తీసుకు వస్తున్న దూర్మమైనా లేబర్ చట్టం కోడ్ వెనకకి తీసుకోవాలని అన్నారు. లేదంటే కార్మికులను ఉదృతం చేస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా రాష్ట్రం దేశం హక్కుల కోసం పోరాడిన ఘనత ఒక్క ఎర్రజెండా మాత్రం ఒక్కటే.కాంట్రాక్టర్ కావొచ్చు ఒక బడా బాబుల నుండి కాపాడాలని అన్నారు. శ్రమ దోపిడీ చేయాలనీ అన్నారు. నూతనంగా ఎన్నికైన కృష్ణ గ్రామాన్ని రాష్ట్రం లోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతడని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం ఉప అధ్యక్షులు గోదల కిష్టారెడ్డి జూపల్లి మహేష్ కాదుర్ల రాములు అన్నేమైనా నర్సిములు అన్నేమైన సిద్దులు రాగుల కిష్టయ్య రాగుల యాదగిరి రాగుల సత్తయ్య కాదుర్ల కనకయ్య అన్నేమైనా పెద్ద కనకయ్య సింగం మెనూ కాదుర్ల యాదగిరి అన్నేమైనా రవి కాదుర్ల మహేష్ ఆరుట్ల నర్సింహ్మ రెడ్డి అన్నేమైనా సురేష్ లింగాల పోచయ్య లింగాల చంద్రం ధ్యానబోయిన సత్యనారాయణ అన్నేమన నర్సిములు హమాలీ సంఘం నాయకులు మాస్కురి చంద్రయ్య చాకలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# డా. యోగితా రానాపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

- వాంకిడి విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసు వ్యవహారం..

**సికింద్రాబాద్, డిసెంబర్ 24 ( సిద్ధిపేట పవర్):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తినడంతో శైలజ అనే విద్యార్థిని మృతి చెందడం, దాదాపు 60 మంది బాలికలు అనారోగ్యానికి గురైన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రానాపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మానేని దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ, రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ఇప్పటివరకు 866 ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైనట్లు గుర్తించింది. ఈ అంశంపై గతంలోనే డాక్టర్ యోగితా రానాను సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని కమిషన్ పేర్కొంది.దీంతో కేసు నంబర్ 318/36/19/2025పై మంగళవారం పునర్విచారణ చేపట్టిన కమిషన్, ప్రభుత్వం నుంచి నివేదిక రాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రెండు వారాల్లోగా పూర్తి స్థాయి నివేదిక సమర్పించకపోతే మానవ హక్కుల చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం అధికారాలను వినియోగించి వ్యక్తిగత చర్యలు చేపడతామని



స్పష్టమైన హెచ్చరిక జారీ చేసినట్లు అడ్వకేట్ రామారావు ఇమ్మనేని తెలిపారు.

# సరస్వతి మరణం బీజేపీకి తీరని లోటు

- మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్, డిసెంబర్ 24 ( సిద్ధిపేట పవర్ ):**

భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు సరస్వతి గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎన్‌డీఎంఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి బుధవారం వారి నివాసానికి చేరుకుని, పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... సరస్వతి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై. సురేష్, కృష్ణ, అండాలు, గుండ్రం మల్లేశ్, శ్రవణ్, బొజ్జ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ సరస్వతి గారి అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం బన్సీలాల్‌పేట్ హిందూ స్మశాన వాటికలో నిర్వహించారు

# వ్యాస రచన పోటీల్లో గెలిపించిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**హుస్నాబాద్ డిసెంబర్ 24:**

మహిళఅభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిద్దిపేట జిల్లామహిళాసాధికారతకేంద్రం ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలం, కేశవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో, మహిళల పై హింస నివారణ పక్షోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివాహల నిరోధక చట్టం2006, సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధింపుల రక్షణ చట్టం2013,భృణ హత్యల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పి.విష్ణు తేజ ప్రథమ బహుమతి, ,దీక్షిత ద్వితీయ బహుమతి, వర్ష తృతీయ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమం



లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ విలాసిని, ఉపాధ్యాయులు ఎం.సంపత్ రావు, ఎన్.సుధీర్,బి.దేవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు కవిత లోలకర్ రెడ్డి జ్యోతి రాజలింగం ను సన్మానించిన బీ ఆర్ యస్ నాయకులు

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం బస్వాపూర్ సర్పంచ్ ఆలేటి కవిత లోకర్ రెడ్డి ఇటిక్యాల సర్పంచ్ నార్సొల్ల జ్యోతి రాజలింగమును గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి పీర్లపల్లి మాజీ సర్పంచ్లు రవికాంటి చంద్రశేఖర్ అంకిల్లా యాదవ రెడ్డి బీ ఆర్ యస్ నాయకులు కేశమైన మహేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నమ్మకం తోఓట్లేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలతో భాగస్వామ్యంలో పాల్గొనాలని గ్రామ అభి



వృద్ధి కి పాటుపడాలనని అన్నారు. గ్రామాల సమస్యలు పరిష్కారం చేయాలనీ తెలిపారు.



# నేతకాని కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం

**ఏటూరునాగారం,డిసెంబర్24(సిద్ధిపేట పవర్ ):**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో నేతకాని కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నేతకాని సర్పంచులకు శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నేతకాని కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేస్కారి రాజమల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ జాడి రాంబాబు (నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు)రొయ్యూరు గ్రామ సర్పంచ్ - కావేరి అర్జున్ (నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు)వీరాపురం గ్రామ సర్పంచ్ కుమ్మరి మానస రామకృష్ణ (నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు)చింతగూడెం గ్రామ ఉపసర్పంచ్ దుర్గం అనిత ప్రభాకర్ (నేతకాని కుల సంఘం ములుగు జిల్లా యువజన నాయకులు)కాంగ్రెస్ పార్టీ నుంచి నేతకాని కులస్తులకు సర్పంచ్ టికెట్లు కేటాయించి,గెలుపుకు సహకరించినందుకు నేతకాని కుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ,స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానం పొందిన ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ముందుండి,నేతకాని సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి,తమ గ్రామాలను రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య ఘట్టంగా, మంచిర్యాల జిల్లా నేతకాని కుల సంఘం అధ్యక్షులు పొట్టాల నాగరాజు శ్రీమేడారం సమ్మక్క-సారలమ్మపై రచించి పాడిన పాటను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారికంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు నేతకాని కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముడిమడుగుల శంకర్ (రిటైర్డ్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కమిషనర్),రాష్ట్ర మాజీ అధ్యక్షులు దుర్గం గోపాల్,రాష్ట్ర నాయకులు సల్లూరి ఎల్లయ్య,దుర్గం సమ్మయ్య,నేతకాని కుల సంఘం ములుగు జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బసారి కారి నాగార్జున్,ములుగు జిల్లా యువజన నాయకులు సునార్కాని సురేందర్,సునర్కాని సాంబశివరావు,గాంధర్ల నరసింహారావు,కుమ్మరి వెంకటే,జనగం వసంతారావు,దుర్గం బైరేస్,పూసల చందు,సదారి కుమార్ తదితర నేతకాని కుల సంఘం నాయకులు, కార్యకర్త



# డిఈవో,డివైఎస్ వో పై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి..

**దుబ్బాక, (సిద్ధిపేట పవర్ ), డిసెంబర్ 24:**

దుబ్బాక ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే తరగతుల నిర్వహణలో అధికారులు తప్పు దోవపడుతున్నారని, ఈ విషయంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డివైఎస్ఓ జంగపల్లి వెంకట నర్సయ్యల పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కి యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. బుధవారం నియోజకవర్గంలో మంత్రి పర్యటన కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కరాటె మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న స్థానికులకు కాకుండా దూర ప్రాంతాల వారికీ కరాటే శిక్షణ క్లాసులు కేటాయించి, స్థానిక కరాటే మాస్టర్ల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కరాటే మాస్టర్లకు వచ్చే అరకొర వేతనం స్థానికులకు అందకుండా డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డివైఎస్ఓ జంగపల్లి వెంకట నర్సయ్య ద్రోహం చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రొసీడింగ్ ప్రకారం అలాట్మెంట్ చేసిన స్కూల్ కాకుండా డబ్బులు తీసుకుని నచ్చిన వారికీ కరాటే క్లాసులను కేటాయించి అధికారాన్ని దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మంత్రికి వివరించారు. పీఎం శ్రీ స్కూల్ దుబ్బాక ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్థానిక కరాటే మాస్టర్లు, మహిళా ఇన్స్ట్రక్టర్లు ఉన్నా కూడా స్థానిక కరాటే మాస్టర్లను కాదని ఇతరులకు కేటాయించడం బాధాకరం అన్నారు. పి ఎం శ్రీ స్కూల్ పథకం కేటాయించక ముందు 10 ఎళ్ళు శిక్షణ అందించిన కరాటే మాస్టర్లకు ద్రోహం చేస్తున్నారని విన్నవించారు. అంతే కాక ఏళ్ళ తరబడిగా దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి ప్రభుత్వ పాఠశాలాల్లో కరాటే శిక్షణ అందిస్తున్న మాస్టర్ల జీవనోపాధిని కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి స్పోర్ట్స్ కొటాకు నిధులు రాకున్నా తమ స్వంత ఖర్చులతో రోజువారీగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్న వారిని జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ కరాటే పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు శిక్షణ అందిస్తున్న తమకు అన్యాయం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలనీ కోరారు. అనంతరం కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ... తమ సమస్యలపై ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి సానుకూలంగా స్పందించారని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో కరాటే మాస్టర్లు రవితేజ, రణదీప్, రాకేష్, సాయి కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# రామకోటి ఆధ్వర్యంలో ముక్కోటి పత్రికలు ఆవిష్కరించిన..

**దుబ్బాక, (సిద్ధిపేట పవర్ ), డిసెంబర్ 24:**

భద్రాచల దేవస్థానంలో ఈనెల 30న కన్నుల పండుగగా జరిగే ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వానం పత్రిక దుబ్బాక బాలాజీ దేవాలయానికి ప్రతి సంవత్సరం అందజేస్తున్నామని శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. బుధవారం భద్రాచలం దేవస్థాన ముక్కోటి ఏకాదశికి సంబందించిన గోడ పత్రికలు, కరపత్రాలు బాలాజీ దేవాలయంలో కత్తి కార్తిక గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దుబ్బాక నుండి గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా గత 3 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నిర్వహించి భద్రాచల కల్యానానికి పంపడం దుబ్బాక భక్తుల గణకీర్తి అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో మనందరిని బాగా స్వాములను చేస్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అని కొనియాడారు. అనంతరం కత్తి కార్తీక గౌడ్ కు , బాలాజీ దేవాలయానికి భద్రాచలం ఆహ్వాన పత్రికను రామకోటి రామరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వడ్ల శ్రీధర్, చింత నాగేందర్, రాజు, అర్చకులు లక్ష్మీ నర్సింహా చార్యులు పాల్గొన్నారు.

